

# నారద భక్తి దర్శనం

# నారద భక్తి దర్శనం

– స్వామి హర్షానంద

# నారద భక్తి దర్శనం

రచయిత :

**స్వామి హర్షానంద**

**రామకృష్ణ మఠం**

దోమలగూడ, హైదరాబాదు – 500 029

Published by :
Adhyaksha
Ramakrishna Math
Domalguda, Hyderabad - 29

© Ramakrishna Math, Hyderabad
All rights reserved

I - 3M - 10 - 2014
ISBN 93-83972-62-3

Printed in India at
Sri Sarada Printers
Hyderabad.

# ముందు మాట

నిజానికి కలియుగంలో అందరూ భక్తులే! కొందరు అధికారానికి భక్తులు, మరికొందరు ధనానికి భక్తులు, ఇంకొందరు భార్యాపుత్రాదులకు భక్తులు – ఇలా ప్రతీ ఒక్కరూ దేనికో దానికి భక్తులే! వీరందరూ భావ దాస్యం కలిగి ఉన్నవారే. అయితే వారిలో ఉన్న ఈ భక్తి స్వల్పకాలమే ఉంటుంది. భగవంతునిపై భక్తి ఉండడమనేది అన్నింటికంటె సర్వోత్కృష్టమైనది. మనిషి తన జీవితాన్ని సార్థకం చేసుకోవడానికి భారతీయ తత్త్వశాస్త్రం కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగమనే నాలుగు మార్గాలను బోధించింది. అయితే భక్తిమార్గంతో పోలిస్తే మిగతా మూడు మార్గాలు కొంచెం కష్టసాధ్యమైనవి. అందునా కలియుగంలో జీవులు అన్నగతప్రాణులు. ఏ అడవులకో, కోనలకో వెళ్ళి తీవ్రతపస్సాధనలను అనుష్ఠించే సామర్థ్యం వారికి లేదు. అందుచేత కలియుగంలో పారమార్థిక లబ్ధిని పొందడానికి భగవన్నామ జప సంకీర్తనాదులతో కూడిన భక్తియోగమే అత్యంత సులభమైన ముక్తిమార్గం.

భక్తిమార్గంలో పయనించే వారికి ఏ విధమైన యోగ్యతలు అవసరం లేదు. కేవలం భగవన్నామస్మరణ, కీర్తనాదులు చేయడం ద్వారానే శమదమాదిషట్కసంపత్తులు సిద్ధిస్తాయి. భక్తి కేవలం భగవంతునితోనే ముడిపడి లేదు. సమాజంలో వసిస్తున్నప్పుడు భక్తుడు జాతి, కుల, మత భేదాలకు అతీతంగా ఉంటాడు. మేమంతా భగవద్భక్తులం, మేమంతా భగవంతునికి చెందినవాళ్ళం అనే భావనతో సర్వులతోనూ స్నేహభావాన్ని కలిగి ఉంటాడు. సామరస్యవాతావరణాన్ని నింపుతాడు.

భక్తిమార్గంలో సాధకుడు పాటించాల్సిన పద్ధతులు, సాధనాపథంలో భక్తునిలో కలిగే మార్పులు తెలియజేసిన వివరణాత్మక గ్రంథమే 'నారద భక్తి సూత్రాలు'. ఇప్పటిదాకా భక్తిమార్గ సాధకులకు ఉపయోగపడే రీతిలో నారద మహర్షి రాసిన భక్తి సూత్రాలపై ఎన్నో గ్రంథాలు వెలువడ్డాయి. మేము 1953 సంవత్సరంలో అప్పటి బెంగుళూరు రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి త్యాగీశానందులు ఆంగ్లంలో రాసిన నారద భక్తి సూత్రాలు పుస్తకాన్ని తెలుగులో అనువదించి 'నారద భక్తి సూత్రాలు' పేరిట ముద్రించడం జరిగింది. అప్పటి నుంచి ఆ పుస్తకం ఎన్నో ముద్రణలకు నోచుకుని వెలువడుతూ ఉంది. ఈ పుస్తకం వేదాంత ధోరణిలో కనిపిస్తుంది.

ఈ నారదీయ భక్తి సూత్రాలను పూర్తిగా భక్తి ధోరణిలో కన్నడ భాషలో 'దేవర్షి నారద భక్తి సూత్రగళు' పేరిట వెలువరించారు. దీని గ్రంథకర్త ప్రస్తుత బెంగుళూరు, రామకృష్ణ మఠాధ్యక్షులు స్వామి హర్షానందులు. దానికి తెలుగు అనువాదమే ఈ ప్రస్తుత గ్రంథం **'నారద భక్తి దర్శనం'**. వీరు బహుముఖ ప్రజ్ఞాశీలి, సంస్కృతపండితులు, A concise Encyclopaedia of Hinduism గ్రంథకర్త. వీరు కన్నడ, ఆంగ్ల భాషలలో ఎన్నో పుస్తకాలు రచించారు. కన్నడ భాషలో ఉన్న నారదీయ భక్తి సూత్రాలను అంకిత భావంతో తెలుగులోకి తర్జుమా చేసి ఇచ్చినవారు బెంగుళూరు వాస్తవ్యులు శ్రీమతి టి.శారదగారు. వారికి మా ధన్యవాదాలు. ఆధ్యాత్మికపరంగా సాధకులకు ఈ గ్రంథం ఉపయుక్తంకాగలదని ఆశిస్తూ.

– ప్రకాశకులు

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | ఉపోద్ఘాతం | .... | viii |
| 2. | గ్రంథకర్త గురించి... | .... | xx |
| 3. | శాస్త్రారంభం | .... | 1 |
| 4. | భక్తిరూపం – స్వరూపం | .... | 6 |
| 5. | భక్తియందు రుచికలిగించే ఫలసూచన | .... | 17 |
| 6. | కామమునకు, భక్తికిగల వ్యత్యాసం | .... | 35 |
| 7. | శాస్త్ర పరిరక్షణ | .... | 47 |
| 8. | ఆంతరిక దృఢభక్తికి బాహ్యలక్షణాలు | .... | 55 |
| 8. | నారదుని సిద్ధాంతం | .... | 64 |
| 9. | పరాభక్తి మరియు భక్తిమార్గ మహత్త్వం | .... | 78 |
| 10. | భక్తి సాధనల వివరణ | .... | 87 |
| 11. | భక్తి సాధనలు | .... | 95 |
| 12. | మాయను అతిక్రమించు ఉపాయం | .... | 131 |
| 13. | ప్రేమభక్తి | .... | 150 |
| 14. | గౌణభక్తి | .... | 162 |
| 15. | గౌణభక్తి సాధకునకు మార్గదర్శనం | .... | 177 |
| 16. | మహాభక్తుల మహిమ | .... | 202 |
| 17. | గౌణభక్తులకు మరికొన్ని ఉపదేశములు | .... | 224 |
| 18. | సర్వసాధనా ఫలము మరియు ముగింపు | .... | 240 |
| 19. | భక్తి యొక్క విభిన్న రూపాలు | .... | 251 |
| 20. | భక్తిదర్శనం – వివిధ ఆచార్యులు | .... | 263 |
| 21. | ఉపసంహారము | .... | 268 |

# ఉపోద్ఘాతం

ఈ భగవత్సృష్టిలో చేతన, అచేతన అనే రెండు వర్గాలకు చెందిన జీవులు మనకు గోచరిస్తాయి. చేతనలో ప్రాణి వర్గం, మనుష్యవర్గం అనేవి రెండు వర్గాలు ఉన్నాయి. ఇందులో స్వతంత్రాలోచన, తన జీవనశైలిని తానే రూపొందించుకోగల సామర్థ్యం, బుద్ధిశక్తి, ప్రజ్ఞ కేవలం మనిషికి మాత్రమే ఉంది గాని మరే ఇతర చేతనానికి లేదు. అందుచేతనే పురందరదాసు 'మానవజన్మ చాలా గొప్పది, అందుచే దానిని దుర్వినియోగం చేసుకోకు ఓ పిచ్చిమానవా!' అన్నారు. ఇంతటి అమూల్యమైన మానవజన్మను పొందటానికి ముందు మనం ఎనభై నాలుగు లక్షల జన్మలను దాటివచ్చామని పురాణాలు ఘోషిస్తున్నాయి.

**సత్యజిజ్ఞాస:**

శరీర పోషణ, సంరక్షణలకు అవసరమైన అన్న, వస్త్ర, గృహాది సౌకర్యాలు సమకూరిన తరువాత ప్రజ్ఞావంతుడైన మానవునిలో సత్యజిజ్ఞాస రేకెత్తుతుంది. జనన మరణాదులు, ప్రకృతి సిద్ధమైన అద్భుతాలు, చేదు జీవితానుభవాలు మొదలైనవి మానవుణ్ణి అంతర్ముఖుణ్ణి చేస్తాయి. 'నేను ఎవరిని? ఈ జన్మను పొందడానికి ముందు నేనెవరిని? ఎక్కడున్నాను? ఎక్కడి నుండి, ఏ విధంగా, ఎందుకు ఈ ప్రపంచములోకి వచ్చాను? మరణమంటే ఏమిటి? మరణానంతరం ఎక్కడికి వెళ్తాను? లేక మరణమే చరమావస్థా?

శూన్యత ఏర్పడుతుందా? ఈ ప్రపంచం ఎక్కడి నుండి వచ్చింది? ఈ విధముగా, ఎందుకు సృష్టింపబడింది? దీని సృష్టికర్త ఎవరు? సృష్టికర్త, నియామకుడు అనేవాడు ఒకడుంటే ఆయన స్వరూపమేమిటి? ఆయనకు, ఈ ప్రపంచానికి, ఇతర జీవులకూ, నాకూ ఉన్న సంబంధమేమిటి? ఈ మానవ జన్మ లక్ష్యమేమిటి? దాన్ని ఏ విధంగా సాధించగలను? మొదలైన ప్రశ్నలు అనాదికాలం నుండి మానవుని వెంటాడుతున్నాయి.

**వేదాలు:**

ఇటువంటి ప్రశ్నలను కూలంకషంగా పరిశీలించి, వాటికి సమాధానాలను కనుగొనటానికి తమ జీవితాలనే పణంగా పెట్టి, తపస్సు, ధ్యానం, జ్ఞానముల ద్వారా పరిష్కారాలను కనుగొని, ముందు తరాలకు మార్గదర్శకులైన మహానుభావులను మనం 'ఋషులు' అంటాం. ఆ ఋషుల నుండి మనకు లభించిన ఆధ్యాత్మిక విద్యను 'వేదాలు' లేక 'శ్రుతులు' అంటాం. ఇవన్నీ ఆ ఋషుల స్వయంకల్పిత జ్ఞానసంపదే గాక వారి పవిత్రమైన మనస్సు ద్వారా సాక్షాత్తూ ఆ భగవంతుని నుండే అభివ్యక్తమైనవని మన నమ్మకం. అందువలన వీటిని 'అపౌరుషేయాలు' అంటారు. ప్రపంచములోని ఇతర ప్రధాన ధర్మాలలో సహితం ఇటువంటి నమ్మకం ఉంది.

**వేదాంతం:**

ఈ వేదాలు లేక శ్రుతుల సారాంశమే 'ఉపనిషత్తులు'. దీనినే వేదాంతమనుట కూడా పరిపాటి. ఈ వేదాంతం ప్రకారం సత్యం, చైతన్యం, అనంతం మరియు ఆనందస్వరూపమైన బ్రహ్మం లేక

పరమాత్మయే ఈ జగత్తుకు మూలాధారం. ఈ జగత్సృష్టి అంతా ఆ చైతన్యం నుండే జనించి, దానిలోనే నిలిచివుండి, దానిలోనే లయమగును. ఈ దేహేంద్రియాలు, మనస్సు మొదలైన వాటికి అతీతమైన శాశ్వత చైతన్య ఆత్మయే మనం. బ్రహ్మం ఈ సృష్టి అంతటిలోనూ, మనందరి అంతరంగంలోనూ, వీటన్నింటినీ మించి బాహ్యాజగత్తులోనూ, అనంతరూపంగా వ్యాపించి ఉంది. అవిద్య లేక అజ్ఞానం వలన దేహేంద్రియాలే మనమని భావించుటచే 'సంసారం' అనబడు జననమరణ చక్రములో చిక్కుకుపోతున్నాం. ఈ సంసార బంధంలో చిక్కుకున్న జీవాత్మలం అనబడే మనం ఎప్పుడైతే బ్రహ్మమును దర్శించి, అనుభవైకవేద్యం చేసుకుంటామో అప్పుడు సంసారచక్రం నుండి విముక్తులమై సహజానందాన్ని నిర్విరామంగాను, శాశ్వతంగాను అనుభవిస్తాం. ఈ ముక్తిని పొందటానికి మనం సత్య, ధర్మ మార్గంలో నడవాలి. ఇంద్రియనిగ్రహాన్ని పాటించాలి. బ్రహ్మమును, పరమాత్మను ప్రేమించాలి.

**భక్తి వేదాంత దర్శనాలు:**

బ్రహ్మం లేక పరమాత్మ స్వరూపం, జీవాత్మ యొక్క నిజరూపం, వీరిద్దరి మధ్యగల సంబంధం, ప్రపంచ స్వరూపం, జీవాత్మల బంధనానికి గల కారణం, వారి ముక్తి మార్గం మరియు వారి ముక్తావస్థత మొదలైన విషయాలపై వివిధ వేదాంత సాంప్రదాయాలలో భిన్నాభిప్రాయాలున్నాయి. సాధారణంగా

'వేదాంత'మనగానే శంకరుని అద్వైత వేదాంతమనే భావన జ్ఞప్తికి వస్తుంది. కాని ఇది సరికాదు. శంకరుని తరువాత వచ్చిన మహామేధావులు, తపస్సంపన్నులు, మహాజ్ఞానులు మరియు మహాభక్తులు అయిన ఎందరో ఆచార్యులు శంకరుని వేదాంతాన్ని తీవ్రవిమర్శకు గురిచేసి తమ వేదాంత సాంప్రదాయానికి పటిష్ఠమైన పునాదులు వేసివెళ్ళారు. వీరిలో రామానుజులు, మధ్వాచార్యులు, వల్లభాచార్యులు మరియు శ్రీకృష్ణ చైతన్యులు ప్రముఖులు. భగవద్భక్తి మరియు భగవదనుగ్రహముచే మోక్షప్రాప్తి కలుగుతుందనేది వీరందరి ఏకాభిప్రాయం. అందువలన వీరి దర్శనాలను భక్తి వేదాంత దర్శనాలు అనవచ్చును.

**భక్తి భావనాభివృద్ధి:**

భక్తిభావన బహు ప్రాచీనమైనది. దీనిని ఋగ్వేద సంహితలోని కొన్ని ప్రార్థనా మంత్రాలలో చూస్తాం. ఉదాహరణకు:

**యః పూర్వ్యాయ వేధసే నవీయసే,**
**సమజ్జానయే విష్ణవే దదాశతి ।**
**యో జాతమస్య మహతో మహి బ్రవత్,**
**సేదు శ్రవోభిర్యుజ్యం చిదభ్యసత్ ॥**

"ఎవడు జగత్కారణుడూ, జగత్స్వరూపుడూ, నిత్యనూతనుడూ, శ్రీపతి అయిన విష్ణువునకు తనను తాను సమర్పించుకుంటాడో, ఆయన శ్రేష్ఠతమ గుణగణాలను స్తుతిస్తుంటాడో అతడే

ఆ చిత్స్వరూపుడైన విష్ణుసాన్నిధ్యాన్ని పొందుతాడు.” (ఋగ్వేద సంహిత 1.156.3)

**వస్యామింద్రాసి మే పితురుత భ్రాతురభుంజతః ।**
**మాతాచమే ఛదయథః సమా వసో వసుత్వనాయ రాధసే ॥**

“ఓ ఇంద్రా, నీవు నా తండ్రి కంటే ఉత్తముడవు, నా సహోదరుని కంటే అధికుడవు, ఓ వసూ! నీవు మరియు నా తల్లి సమానులు. శ్రేయస్సుకై నన్ను కాపాడు!” (8.1.6)

ప్రాచీన ఉపనిషత్తులలో ‘భక్తి’ అనే పదం కనిపించక పోయినప్పటికీ, ఆ భావన అనేకచోట్ల వ్యక్తీకరింపబడినది. కఠోపనిషత్తు (1.2.23) మరియు ముండకోపనిషత్తు (3.2.4) రెండింటిలోనూ ఈ భావన కనిపిస్తుంది.

**నాయమాత్మా ప్రవచనేన లభ్యో**
**న మేధయా న బహునా శ్రుతేన ।**
**యమేవైష వృణుతే తేన లభ్యః**
**తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్ ॥**

“ఈ ఆత్మ ఉపన్యాసాల ద్వారా లభ్యం కాదు. మేధాశక్తి వలన గాని, శ్రవణం వలన గాని లభించదు. ఎవరైతే పరమాత్మను కాంక్షిస్తారో, ఆ కాంక్షించే ఆత్మకే ఆయన లభ్యమవుతాడు. అటువంటి ఉపాసకునకు మాత్రమే పరమాత్మ తన స్వరూపాన్ని వ్యక్తపరుస్తాడు. సాక్షాత్కరింపజేస్తాడు.”

కఠోపనిషత్తులోని (1.2.20) మరొక మంత్రములోనూ ఈ భగవత్కృప అనే భావన కనిపిస్తుంది. “తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుప్రసాదాన్మహి మానమాత్మనః” కామ్యకర్మ రహితుడైన సాధకుడు, పరమాత్మ అనుగ్రహం చేత ఆయన మహిమను ఎప్పుడైతే తెలుసుకుంటాడో, అప్పుడు అతడు శోకరహితుడవుతాడు.

శ్వేతాశ్వతరోపనిషత్తులో (6.18; 6.23) భక్తి–శరణాగతి అనే పదాలను నేరుగా ప్రయోగించారు.

**యో బ్రహ్మాణం విదధాతి పూర్వం**
**యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై ।**
**తం హ దేవమాత్మ బుద్ధి ప్రకాశం**
**ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే ॥**

“సృష్టికి మూలమైన (చతుర్ముఖ) బ్రహ్మను ఎవరు ఉత్పన్నం చేసి, అతని యందే వేదాలను ప్రచోదింపజేసినటువంటి దేవాత్మ, మహాన్‌బుద్ధియైన దేవదేవుని, ముముక్షువునై శరణువేడుచున్నాను.”

**యస్యదేవే పరాభక్తిర్యథా దేవే తథా గురౌ ।**
**తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః ప్రకాశంతే మహాత్మనః ॥**

“ఎవరికైతే పరమేశ్వరుని యందు పరాభక్తి వుంటుందో, అదే పరాభక్తి గురువు నందు గల మహాత్మునికి (తెలియజేసిన సత్యాలు) మాత్రమే ప్రస్ఫుటమవుతాయి.”

అదే విధముగా వేదోపనిషత్తులలో బీజరూపముగా కనిపించే దేవతాప్రేమ, భగవదనుగ్రహం, గురుభక్తి, శరణాగతి మొదలైన వివిధ భక్తి మార్గాలు ఇతిహాస-పురాణ కాలం నాటికే అనేకములు ఉత్పన్నమైనాయి. ఈ కాలములో భక్తి సాహిత్యం మనకు అపారంగా లభిస్తున్నది.

దీనిలో అత్యంత ముఖ్య గ్రంథాలు: మహాభారతములోని భగవద్గీత (భీష్మపర్వం 25-42) మరియు నారాయణీయం (శాంతి పర్వం 322-351), విష్ణు పురాణం, భాగవతం, శాండిల్యుని భక్తి సూత్రములు, నారద భక్తి సూత్రములు, నారద పాంచరాత్రము, అహిర్బుధ్న్య సంహిత, భక్తి రసాయనం, భక్తి రసామృత సింధువు మొదలైనవి. ఇవిగాక అన్ని పురాణ-ఉప పురాణాలలో భక్తి సాహిత్యం విస్తారంగా లభిస్తుంది. దీనితోబాటు దేశభాషలలో కూడ అనేకాలైన భక్తిపద్యాలు, పాటలు కానవస్తాయి.

**భక్తిదర్శనం:**

భక్తివేదాంత గ్రంథాలలో కన్పించే భక్తిదర్శనాన్ని అత్యంత స్థూలముగా ఈ విధముగా సంగ్రహింపగలం. పరమాత్మ ఏ విధముగా నిర్గుణ నిరాకారుడో అదే విధముగా సగుణ సాకారుడు కూడా. ఇవి ఒకే పరమాత్మ యొక్క సత్యమూ, సమానమూ అయిన రెండు రూపాలు మాత్రమే గాని మొదటిది గొప్పది, రెండవది తక్కువది అని భావించడం సరికాదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Narada+Bhakti+Darsanam**

* * *